
ఇంటికన్న
బడి పదిలం
వసుంధర



ఇంటికన్న
బడి పదిలం
వసుంధర
కావ్య
పబ్లిషింగ్ హౌస్

**ఇంటికన్న బడి పదిలం**

**రచన : వసుంధర**

బొమ్మలు : బాలి

**© శ్రీమతి జొన్నలగడ్డ రామలక్ష్మి**

తొలి ప్రచురణ : సెప్టెంబరు, 2013

ISBN: 978-93-83057-07-8

*ప్రచురణ*

**కావ్య పబ్లిషింగ్ హౌస్**

12-13-830/13/బి, ఫ్లాట్ నెం.103,

ఎస్.ఎస్.ఆర్. అపార్ట్‌మెంట్స్,

గోకుల్‌నగర్, తార్నాక,

సికింద్రాబాద్ - 500 017.

ఫోన్ : 9989599135

email : kavyaph11@gmail.com

For eBOOK: kinige.com

*ప్రతులకు*

మంచి పుస్తకం, తార్నాక, సికింద్రాబాదు, ఫోన్: 9490746614.

email: info@manchipustakam.in

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాదు.

నవోదయ బుక్‌హౌస్, హైదరాబాదు.

మైత్రీ బుక్‌హౌస్, విజయవాడ.

***వెల రూ. 60/-***

*ముద్రణ*

చరిత ఇంప్రెషన్స్

హైదరాబాద్ - 500 020.

# ఇల్లు-గుడి-బడి

**ఈ** సృష్టి ఒక విచిత్రం. ఈ విశాల విశ్వంలో ఎన్నో నక్షత్రాలు. వాటి చుట్టూ తిరిగే గ్రహాలు. ఆ గ్రహాల చుట్టూ తిరిగే ఉపగ్రహాలు.

గ్రహాలైనా, నక్షత్రాలైనా, మరే పదార్థమైనా – అన్నీ పరమాణువులనే ఇటుకలతో నిర్మితమైనవే. ఆ పరమాణువు స్వరూపం కూడా విశ్వాన్ని పోలి ఉండడం విచిత్రం. పరమాణువు మధ్యలో ధన విద్యుత్కణాలతో (ప్రోటాన్లు) నిండిన కేంద్రబిందువు (న్యూక్లియస్) ఉంటుంది. దానిచుట్టూ వేర్వేరు దూరాల్లో తిరుగుతూంటాయి ప్రోటాన్లకు సరిపడ ఋణ విద్యుత్కణాలు (ఎలక్ట్రాన్లు).

సృష్టి మర్మమంతా పరమాణు నిర్మాణంలోనే ఉంది. ఈ పరమాణువుల్ని ఎవరో (మనం దేవుడని అనుకుందాం) ఒక పద్ధతిలో తయారు చేసినట్లు తోస్తుంది: న్యూక్లియస్‌లో ఒకే ఒక ప్రోటాన్ ఉంటే అది హైడ్రోజన్ పరమాణువు. ఆ న్యూక్లియస్‌కి మరో ప్రోటాన్ కలిపితే హీలియంగా మారుతుంది. అలా ఒకొక్క ప్రోటానే కలిపినప్పుడల్లా ఓ కొత్త పరమాణువు వస్తుంది. అలా న్యూక్లియస్‌లో ప్రోటాన్లు 8 ఉంటే అది ఆక్సిజన్. 12 ఉంటే బొగ్గు. 26 ఉంటే ఇనుము. 47 ఉంటే వెండి. 79 ఉంటే బంగారం. అలాంటి పరమాణు మూలకాలు 92 ఉన్నాయని తొలుత గుర్తించారు. క్రమంగా మరిన్నింటిని గుర్తించగా వాటి సంఖ్య ఇప్పుడు 118 దాటింది.

ఇది అనంత విశ్వం. కానీ ఇంతటి విశ్వంలో జీవజాలం మనుగడ సాగించాలంటే కొన్ని షరతులున్నాయి. ఒకటి – హైడ్రోజన్ రెండు పాళ్లూ, ఆక్సిజన్ ఒక పాలూ కలిసి తయారైన నీరు కావాలి. రెండు – వాతావరణంలో తగినంత ప్రాణవాయువు ఉండాలి. మూడు – బొగ్గు, హైడ్రోజన్ కలిసి మీథేన్‌గా మారి జీవకణాల్ని తయారు చెయ్యాలి. ఈ మూడు షరతులకూ తగిన వాతావరణం మనకి తెలిసి ప్రస్తుతానికి భూగ్రహంమీద మాత్రమే

ఉంది. అందుకే దేవుడు తన సృష్టికి విశ్వంలో భూమి పదిలం అనుకున్నాడు.

భూమిపై సృష్టి కూడా ఒక క్రమ పద్ధతిలో జరిగింది. తొలుత ఏక కణజీవి అమీబా ఏర్పడింది. పరిణామక్రమంలో జలచరాలు, సరీసృపాలు, పక్షులు వగైరా జీవజాలం ఈ భూమిపై సంచరించింది. మనిషికి అనువైన సకల సదుపాయాలూ ఏర్పడ్డాకనే భూమ్మీద మానవజాతి రూపొందింది.

దేవుడు మనిషికి కావలసినవన్నీ సమకూర్చే ప్రకృతిని భూమ్మీద సృష్టించాడు. జీవజాలంలోకి ఉత్కృష్టమైన మానవజాతి మనుగడ భూమికి ముఖ్యమనుకుని – ఏ జీవానికీ లేనంత గొప్ప మెదడునిచ్చాడు. ఆ మెదడుని ఉపయోగించిన మనిషి – తనకీ జన్మనిచ్చిన దేవుడికి కృతజ్ఞతతో గుడి కట్టాడు. తనని తాను క్రూరజంతువులనించి కాపాడుకుందుకు ప్రకృతికన్న ఇల్లు పదిలం అనుకుని – నేలని పంచుకుని స్వంతం చేసుకుని దానిమీద ఇల్లు కట్టుకున్నాడు.

మెదడు జ్ఞానంతో పాటు స్వార్థాన్నీ ఇస్తుంది. అందువల్ల ఒకే ఇంట్లో మనిషికీ మనిషికీ పడని సందర్భాలుండేవి. మనశ్శాంతికోసం గుడికి వెళ్లి ఇంటికన్న గుడి పదిలం అనుకునేవాడు. కానీ స్వార్థాన్ని జయించాలన్నా, జ్ఞానాన్ని వివేకంగా మార్చుకోవాలన్నా – మనిషికి ఇంటికన్న బడి పదిలం. బడి అంటే పాఠాలు చెప్పే మేస్టర్లుండే భవంతి మాత్రమే కాదు. మన చుట్టూ జరిగే అనుభవాల్నించి పాఠాలు నేర్చుకునే వివేకం కూడా. ఆ వివేకమే మన ప్రకృతికీ, ఈ సృష్టికీ, మానవజన్మ ఉత్కృష్టతకీ న్యాయం చేకూర్చుతుంది.

ఈ పుస్తకంలో పాత్రలు సజీవాలు. సంఘటనలు వాస్తవాలు. కథలు – హైస్కూలు స్థాయి బాలలు – *'ఇంటికన్న బడి పదిలం'* చేసుకునేలా తమ మెదడుకు శిక్షణ ఇచ్చే సాధనాలు.

ఈ రచనకు ప్రేరణ, ప్రచురణ (ఆగస్ట్17, 1984 నుంచి ఆగస్ట్ 16, 1985 వరకూ) స్వాతి వారపత్రిక. పాత్రల్నీ, సన్నివేశాల్నీ బొమ్మలతో కళ్లకి కట్టించినది బాలి. ఈ రచన ముద్రణకు ప్రేరణ 'రచన' శాయి. ప్రచురణ కావ్య పబ్లిషింగ్ హౌస్ పరుచూరి సుబ్బయ్య. వీరందరికీ మా ధన్యవాదాలు.

*ఆగస్ట్ 26, 2013* **– వసుంధర**

# ఇంటికన్నా బడి పదిలం

**రాజమండ్రిలో** ఇన్నీసుపేటలో ఓ చిన్న డాబా ఇల్లుంది. ఆ యింట్లో ఉంటున్నారు సోమరాజుగారు. ఒకప్పుడా ఇల్లు ఎంతో సందడిగా ఉండేది. ఇప్పుడా ఇంట్లో సోమరాజుగారు, ఆయన భార్య మహాలక్ష్మి – ఇద్దరే ఉంటున్నారు. వాళ్ళ పిల్లలందరూ పెద్దవాళ్లై ఎక్కడెక్కడో ఉద్యోగాలు చేసుకుంటున్నారు. ఎప్పుడైనా ఏడాదికో రెండేళ్లకో ఓసారి వచ్చి తండ్రినీ, తల్లినీ చూసి వెడుతూంటారు వాళ్లు.

సోమరాజుగారికి జీవితంలో అన్ని రకాల అనుభవాలూ ఉన్నాయి. ఆయన వ్యవసాయం చేశారు. వ్యాపారం చేశారు. బడిపంతులుగా ఉద్యోగం చేశారు. వారసత్వంగా వచ్చిన కరణీకమూ కొన్నాళ్లు చేశారు. ఆయన బియ్యేదాకా చదువుకున్నారు.

సోమరాజుగారికి కవిత్వం చెప్పడం వచ్చు. ఆయన నోట పద్యాలు వింటూంటే ఎంతో మధురంగా ఉంటుంది. అలాగే ఆయనకు చరిత్ర పాఠాలన్నా ఆసక్తి. ప్రపంచంలో రాజ్యాలేర్పడిన నాటినుంచి ఈ క్షణం వరకూ ఎక్కడెక్కడ ఏం జరిగిందో, జరుగుతోందో ఆయనకు తెలుసు.

సోమరాజుగారికి ఓర్పు కూడా ఎక్కువ. తండ్రి దుబారా చేస్తే ఎలా వినయంగా సహించారో, పిల్లలు తననెదిరించినప్పుడూ అలాగే మౌనంగా భరించారాయన. ఎన్నో భరించినా ఇప్పుడు ఒంటరితనాన్ని భరించలేక పోతున్నారాయన. రోజూ భార్యకు భగవద్గీతాసారం చెప్పినా, ఇంటిలో సందడి లేకపోవడం ఆయనకు బాధగా ఉండేది.

అలాంటప్పుడు వరప్రసాదుడిలా ఆ యింట్లోకి వచ్చాడు వరప్రసాద్! వాడు సోమరాజుగారికి వరుసకి మనుమడవుతాడు. వరప్రసాద్ నాన్న ఏదో పనుండి, కొడుకుని తీసుకుని రాజమండ్రికి వచ్చాడు. కాసేపాయన బయటకు



వెడితే సోమరాజుగారు వరప్రసాద్‌ను పలకరించి కబుర్లు మొదలుపెట్టారు. కాసేపటిలోనే వాళ్లిద్దరూ మంచి స్నేహితులైపోయారు. వరప్రసాద్ తండ్రి బయట్నించి తిరిగి వచ్చి వీళ్ల స్నేహం చూసి ఆశ్చర్యపడి "అరే – మావాడు ఎవ్వరితోటీ మాట్లాడడు. మీతో ఇంత స్నేహమెలాగైందీ?" అన్నాడు.

"నాన్నా! ఈ తాతయ్య నాకెంతో నచ్చాడు" అన్నాడు వరప్రసాద్.

వాడి తండ్రి నిట్టూర్చి, "పోనీలే, ఇన్నాళ్లకు నీకో మనిషి నచ్చడం అయింది" అని, ఆయన సోమరాజుగారికి వాడి కథ చెప్పాడు.

వరప్రసాద్‌కు నత్తి ఉంది. బడికి వెడితే అందరూ వాడిని వేళాకోళం చేస్తున్నారని బడి మానేశాడు. వాడికిప్పుడు పదేళ్లు. ఇంట్లోనే చదివించి పదిహేనేళ్లు రాకుండా మెట్రిక్‌కి కట్టించాలనుకుంటున్నాడు తండ్రి.

"అసలు మీ వాడికి నత్తి అని ఎవరన్నారూ? నిక్షేపంలా మాట్లాడుతున్నాడు కదా" అన్నారు సోమరాజుగారు.

"మమమ మరి... అందరూ నానానానాకు నననత్తి ఉందనే అంటారు. అది నినినిజం కూడా" అన్నాడు వరప్రసాద్.

సోమరాజుగారు నవ్వి, "నువ్వు నా దగ్గరుండిపోకూడదూ, నీ నత్తి పోగొట్టేస్తాను!" అన్నారు.

"నునునువ్వు నానా నత్తి పోగొొట్టగలవా?" అన్నాడు వరప్రసాద్ ఆశ్చర్యంగానూ, ఆశగానూ. సోమరాజుగారు అవుననగానే వాడు తండ్రితో అక్కడుండిపోతానని అన్నాడు.

"మీకు అనవసరంగా ఇబ్బంది అవుతుందేమో" అన్నాడు వరప్రసాద్ తండ్రి.

"కాలక్షేపానికి మనుషులు లేక నాకు ఇబ్బందిగా ఉంది. కొన్నాళ్లు మీవాణ్ణి నాతో ఉండనివ్వు. ఎప్పుడు బెంగ పెట్టుకుంటే అప్పుడు పంపించేస్తాను" అన్నారు సోమరాజుగారు.

తండ్రి వెళ్ళిపోయేక వరప్రసాద్ ఆత్రుతగా, "తాతాతాతయ్యా, నాకు నినిజంగా నత్తి పోపోతుందా?" అనడిగాడు సోమరాజుగారిని.

"ఎందుకు పోదూ? నీకు నత్తి సుబ్బారావు కథ తెలియదా?" అన్నారు సోమరాజుగారు.

"కథా – చెచె చెప్పు తాతయ్యా!" అన్నాడు వరప్రసాద్ ఉత్సాహంగా.

సోమరాజుగారు వెంటనే, "ఇదిగో మహాలక్ష్మీ! ఒక్క గ్లాసుడు నీళ్లు తీసుకురా" అన్నారు. తర్వాత భార్య తెచ్చిన మంచినీళ్లు తాగి కథ చెప్పడం ప్రారంభించారు.

# నత్తిసుబ్బారావుకథ

సుబ్బారావు ఇంటిపేరు నిట్టల. కానీ ఎన్.సుబ్బారావు అంటే అందరూ నత్తి సుబ్బారావనే అనుకునేవారు. మొదట్లో సుబ్బారావు బాగా ఉడుక్కునేవాడు కానీ క్రమంగా అలవాటు పడిపోయాడు.

సుబ్బారావుకు తొందరెక్కువ. పరీక్షల్లో తొందరపాటు వల్ల ఏదో తప్పు చేస్తుండేవాడు. అందువల్లనే ఏ సబ్జక్టులోనూ ఫస్టు మార్కు వచ్చేది కాదు. కానీ మనిషి మాత్రం మహా తెలివైనవాడు.

సుబ్బారావు ఎనిమిదో తరగతిలో ఉన్నప్పుడు, ఆ క్లాసులోనే సరళ అని ఓ గొప్పవాళ్ల పిల్ల చేరింది. ఆ పిల్ల ఎంతో అందంగా ఉండేది. అందరికంటే మంచి బట్టలు ధరించేది. స్కూలుకు కార్లోవచ్చేది. అందుకని అందరూ ఆ

పిల్లతో స్నేహం చేయాలని ఆత్రపడేవారు.

సరళ మాత్రం ఎక్కువగా సుబ్బారావుతోనే మాట్లాడేది. తీరిక సమయంలో అర్థంకాని పాఠాలు సుబ్బారావుచేత చెప్పించుకుని వాడి తెలివితేటల్ని మెచ్చుకునేది.

ఆ క్లాసులోనే గోవిందరావని ఇంకొకడున్నాడు. వాడికి అన్నింట్లోనూ ఫస్టుమార్కులు వస్తూండేవి. సరళ తన గొప్పతనాన్ని గుర్తించకుండా, సుబ్బారావు చేత పాఠాలు చెప్పించుకుంటోందని వాడికి మంటగా ఉండేది. అందుకని ఒక రోజున వాడు క్లాసులో సుబ్బారావుతో పోటీ పడ్డాడు.

ఆ రోజు మేస్టారు రాలేదు. ఒక పీరియడ్ సెలవు. ఆ పీరియడ్లో సుబ్బారావుకీ గోవిందరావుకీ పోటీ. పోటీ ఎలాగంటే –

మొత్తం పదిమంది కుర్రాళ్లు పది ప్రశ్నలడుగుతారు. వాటికి గోవిందరావూ, సుబ్బారావూ వేర్వేరు కాగితాలమీద జవాబులు రాసివ్వాలి. ఎవరెక్కువ ఆన్సరు చేస్తే వారు రెండో వాళ్లని తిట్టిన తిట్టు తిట్టకుండా పది నిమిషాలు తిట్టాలి.

పోటీ జరిగింది. అంతా అనుకున్నట్లు గోవిందరావు నెగ్గలేదు. సుబ్బారావే నెగ్గాడు. ఇప్పుడు సుబ్బారావు క్లాసులో అందరిముందూ పది నిముషాల సేపు గోవిందరావుని తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టాలి.

సుబ్బారావు నెమ్మదిగా, "తిట్టిన తిట్టు తితి తిట్టకూడదంటే కాగితం మీద రారాసుకోవాలి. పదినిముషాల సేపంటే చాలా తితితితిట్లు కావాలి. అందుకు నాకు వారం రోజులు వ్యవధి కావాలి" అన్నాడు. అంతా సరేనన్నారు.

సరిగ్గా వారం రోజులు గడిచేక సుబ్బారావు ఓ కాగితం తెచ్చుకుని వచ్చాడు "కుళ్లు వెధవా, పందిమొహం వాడా, సిగ్గులేనివాడా, గాడిద కొడకా" అంటూ పది నిముషాలసేపు ఆగకుండా గోవిందరావును తిట్టాడు. తిట్టినప్పుడు ఒక్క మాట కూడా నత్తిగా పలకలేదు. గోవిందరావు ముఖం మాడిపోయింది.

ఆ తర్వాత మళ్లీ సుబ్బారావుకు నత్తి రాలేదు సరికదా క్లాసుల్లో తనే ఫస్టు రాసాగాడు.

ఈ కథ వింటూనే వరప్రసాద్ ఆత్రుతగా, "తాతయ్యా! సుసుసుబ్బారావుకి నత్తి ఎఎఎలా పోయింది? పోపోటీలో నెగ్గగానే ననమ్మకం పెపెపెరిగి పోయిందా?" అన్నాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=2126](http://kinige.com/kbook.php?id=2126)**


* * *